## క్లుప్తంగా

### వైద్య శిబిరాలను సద్వినియోగ పర్చుకోవాలి



**సత్తెనపల్లి:** స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగ పర్చు కోవాలని ఆరో వార్డు వైఎస్ఆర్ సీపీ కౌన్సిలర్ సదనం సత్యవాణి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో కిషోర్ డయాబెటిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గుంటూరు వారి ఆధ్వర్యంలో డాక్టర్ కిషోర్ కుమార్ సహకారంతో సత్తెనపల్లి పట్టణంలోని 5వ సచివాలయంలో మంగళవారం ఉచిత డయాబెటిక్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ వార్డ్ కౌన్సిలర్ సదనం సత్యవాణి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా ప్రజల కనీస అవసరాలు తీర్చుతూ ఆరోగ్య పరంగా కూడా ఉచిత మెడికల్ క్యాంప్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ కిషోర్ కుమార్ 50 మందికి ఉచిత పరిక్షలు నిర్వహించి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియ జేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాతంగి సాంబశివరావు, జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, సెక్రటరీ సరికొండ రమాదేవి, ట్రెజరర్ వనమా నాగేశ్వరరావు, పాస్టు ప్రసిడెంట్ పాయసం మహేష్ బాబు, తుమ్మల వెంకటేష్, ఆవులమంద కమలాకర్, శ్రీదర్ బాబు, హాస్పిటల్ సిబ్బంది పి అంబిక, డి మౌనిక, సౌజన్యవతి, రజని పాల్గొన్నారు.

### దాతల సహకారం ఎనలేనిది



**అచ్చంపేట:** విద్యాభివృద్ధికి ప్రభుత్వంతోపాటు దాతలు, సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని జెడ్పీటీసీ సభ్యులు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. దివంగత ఉపాధ్యాయులు ముప్పాళ్ల గోపాల కృష్ణమూర్తి శతజయంతి కార్యక్రమంలో భాగంగా వారి కుమారులు స్థానిక తుమేపల్లి శ్రీరాములు జిల్లా పరిషత్ హైస్కూలులో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గత యేడాది టెన్త్ టాపర్స్‌కు గోల్డ్, సిల్వర్, బ్రాస్ మెడల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యులు మాట్లాడారు. 75 సంవత్సరాల క్రితం ఏర్పడిన పాఠశాలలో ప్రథమ ఉపాధ్యాయులుగా పనిచేసిన ముప్పాళ్ల గోపాలకృష్ణమూర్తి శతజయంతి కార్యక్రమాల్లో విద్యార్థులను ప్రోత్సహించడం, వారిని విశిష్ట అవార్డులతో గౌరవించడం వల్ల మిగిలిన విద్యార్థుల్లో కూడా ప్రోత్సాహం నింపినట్లవుతుందన్నారు. స్కూల్ ఫస్ట్ ర్యాంకు సాధించిన శివనాగ సింధు, సెకండ్ ర్యాంక్ సాధించిన కావటి పూజిత, మూడవ ర్యాంక్ సాధించిన షేక్ సాహీనాలను గోపాలకృష్ణమూర్తి కుమారులు సుబ్రమణ్యం, నరశింహమూర్తి, వెంకటేశ్వర్లుకు అవార్డులు ప్రధానం చేశారు. అనంతరం జాతీయ ఉపకార వేతనాలకొరకు సాధనచేసే విద్యార్థుల కోసం పాఠశాలకు సుమారు రూ.10వేల రూపాయల విలువచేసే పుస్తకాలను 16 సెట్ల పుస్తకాలను ముప్పాళ్ల వెంకటేశ్వర్లు బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పాఠశాల హెచ్‌యం సీహెచ్ కళ్యాణి అధ్యక్షత వహించారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**దాచేపల్లి:** మండలంలోని మాదినపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ దండే నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. మాదినపాడు, సారంగపల్లి అగ్రహారం, కొత్తూరు, తంగెడ, ముత్యాలంపాడు, భట్రుపాలెం, కాట్రపాడు గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.

### ఇరువర్గాల మధ్య ఘర్షణ

**సత్తెనపల్లి:** పాతకక్షల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగిన ఘటన పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లిలో మంగళవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మహిళల వాదనలతో మొదలైన గొడవ ఒక వర్గం పై మరో వర్గం కత్తితో దాడి చేయడంతో నల్లగట్ల తిరుములరావు, నల్లగట్ల బ్రహ్మంలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# త్యాగమూర్తుల స్ఫూర్తిని ఇనుమడింప చేద్దాం

- అమరవీరుల త్యాగాలును నేటి తరానికి తెలియజేద్దాం
- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు,మాజీ శాసన సభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి



జండావందనం చేసిన రైతులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరరావు



సత్తెనపల్లిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జాతీయజెండాకు సెల్యూట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే యర్రం, పార్టీ నాయకులు



బెల్లంకొండలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ పద్మావెంకటేశ్వరరెడ్డి, అధికారులు



ముప్పాళ్ళ జెడ్పీ పాఠశాలలో షీల్డు, బహుమతిని అందజేస్తున్న లింగారెడ్డి



మాదల జెడ్పీ పాఠశాలలో ట్యాబ్‌లు, ప్రశంసాపత్రంతో పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు

**సత్తెనపల్లి:** స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేద్దామని, సౌభ్రాతృత్వ స్ఫూర్తితో దేశ ఖ్యాతిని ఇనుమడింప జేసేందుకు కృషి చేద్దామని మాజీ శాసన సభ్యుడు యర్రం వెంకటేశ్వర రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్ ఆర్ సీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురువేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావునాయక్,కోఆప్షన్ మెంబర్ సహరా మౌలాలి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు ఉన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో.....**

ఎందరో మహనీయుల ప్రాణ త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని మున్సిపల్ చైర్ పర్సన్ చలంచర్ల లక్ష్మీ తులసి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని సబ్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకట లక్ష్మి పీడీఎం కోర్టులో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజయవాడ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.జ్యోతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరు లింగారెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని గాంధీ చౌక్ నందు గల మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆత్మకూరు వెంకట హరే రామ చెంచయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 55 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

**మహనీయుల త్యాగాలు వృథాకాకూడదు**

**అచ్చంపేట:** ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే యావత్ భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, అలాంటి మహనీయుల త్యాగాలు వృథా కాకూడదని, వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ సోదర భావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆవరణలో మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సహకార సంఘాలను బలోపేతం చేసి, రైతులకు మెరుగైన సేవలను అందించేందు ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తుందన్నారు. ముందుగా ఆయన జాతీయ జండా ఎగురవేసి జెండావందనం చేశారు. రైతులకు, సంఘ సభ్యులు స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, సంఘ అధ్యక్షుడు రామిశెట్టి రంగయ్య, మాజీ అధ్యక్షులు చినయల్లమందయ్య, సర్పంచ్ కంబాల వీరబాబు, వైస్ ఎంపీపీలు గంగసాని బాబు, తెల్లమేకల నాగరాజు, టౌన్‌పార్టీ కన్వీనర్ సమరం(సైదావలి) పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో.....**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ముఖ్య అతిధిగా జడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

**తహసీల్దారు కార్యాలయంలో....**

స్థానిక తహసీల్దారు కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహశీల్దారు సీహెచ్ పద్మాదేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**తాళ్లచెరువులో....**

తాళ్లచెరువులోని ఆర్సీయం ఎలిమెంటర్ స్కూలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్లేట్లు, గ్లాసులు, చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. ఎంఈఓ నరశింహారావు పాల్గొన్ని స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌యం తుమ్మా శౌరెడ్డి, సర్పంచ్ కిక్కురు అర్లారెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ బాలశౌరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలలో వేడుకలు నిర్వహించారు.

**దేశ సమగ్రతను కాపాడుకోవాలి**

**సత్తెనపల్లి:** భారతదేశ స్వాతంత్ర్యం, సమైక్యత, సమగ్రత, రాజ్యాంగం ప్రమాదంలో పడిందని కాపాడుకునేందుకు స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో యువత పునరంకితం కావాలని సీపీఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సీపీఎం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చలమయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రజల మధ్య మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలను చీల్చి అరాచకాలకు, అక్రమాలకు పాల్పడుతుందని, ప్రజలను అభద్రత భావానికి గురి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గుంటుపల్లి బాలకృష్ణ, జడ రాజ కుమార్, అవ్వారు ప్రసాద్ రావు,పొట్టి సూర్యప్రకాశరావు, గడ్డం సుసులోన్, పులిపాటి రామారావు, మామిడి జగన్నాధరావు, పంతంగి ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా వాడవాడలా జెండా పండుగ **అమరావతి:** మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేకల హనుమంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛాస్వాతంత్ర్యాలన్నారు. వారుచూపిన బాటలో నడుస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఈసందర్భంగా ప్రముఖ గాంధేయవాది, ధాన్యకటక విహార ట్రస్టు చైర్మన్ డాక్టర్ వావిలాల సుబ్బారావును ఘనంగా సత్కరించారు. అమరావతి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎ.వి బ్రహ్మంలు జాతీయ జెండాను ఎగురవేశారు. మల్లాది జెడ్పీ హైస్కూల్లో జరిగిన జెండా వందన కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తూ పదోన్నతిపై వెళ్లిన ఎస్ వి రమణారావు పదివే రూపాయల విలువైన కంప్యూటర్ ప్రింటర్‌ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ బాబు, మల్లాది మాజీ సర్పంచ్ భవిరిశెట్టి హనుమంతరావు, వెంపావాసు, కోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**క్రోసూరు:** 77వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, బ్యాంకులు, ఏఈఎల్‌సీ చర్చి ఆవరణలో, మోడల్ స్కూల్ , సచివాలయాల్లో, పోలీసు స్టేషన్‌లో మంగళవారం జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందన సమర్పణ చేశారు. మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో, క్రోసూరు మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి జెండా వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంపై పెత్తనం చేసిన బ్రిటీష్ పాలకులను తరిమి కొట్టేందుకు ఎందరో మహనీయులు పోరాడి, ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్ర్యం సాధించారని అన్నారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ ,నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామారాజు, మరెందరో త్యాగధనుల త్యాగాలతో స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, ఏఎంసీ చైర్మన్ ఈదాసాంబిరెడ్డి,అప్పిరెడ్డి, పాశంశ్రీనివాసరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటిదాను, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, యార్డు డైరెక్టర్లు, సెక్రటరీ శంకరరెడ్డి పాల్గొన్నారు.

**వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో...**

క్రోసూరు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవేడుకలు స్థానిక జాతీయ విగ్రహాల సెంటర్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బోర్డుస్కూల్ విద్యార్థులకు బుక్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రతినిధులు తొమ్మండ్రు నాగేశ్వరరావు, కట్టమూరి అప్పారావు, బింగినవీవస్, పూర్ణచంద్రరావు, మోహన్‌బాబు, కొజ్జారామాంజనేయులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు నగదు పురస్కారాలు**

**ఊటుకూరు(క్రోసూరు) :** మండలంలోని ఊటుకూరు గ్రామంలో జెడ్పీపాఠశాలలో 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బుడే జాతీయ జెండాను ఎగురవేయగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ చంద్రశేఖరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు జెండా వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా గత 2023 విద్యా సంవత్సరానికి పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులు సీహెచ్ నవ్యశ్రీ, ఏ.నవ్య, ఎం.నందినీలకు సర్గీయ చిన్నంసెట్టి వెంకటేశ్వర్లు, శివయ్యల జ్ఞాపకార్థం వారి సోదరుడు వెంకట్రావు రూ.10 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా మొదటి యూనిట్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేసారు. కార్యక్రమం వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ జె.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**ముప్పాళ్ళలో...**

**ముప్పాళ్ళ:** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, గ్రామ పంచాయతీల్లోను, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోను 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎంపీపీ మారూరిపద్మ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. దమ్మాలపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో జెడ్పీటీసీ శిరిగిరిచంద్రకళ పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏఓ ఎమ్.అరుణ, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ ఒంగోలురాజు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి పి.రమాదేవి లు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. బొల్లవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో భాగంగా చెడు అలవాట్లు, బలహీనతలు లేని ఇరువురి పేరెంట్స్‌కు ఒక్కొక్కరికీ రూ. 2వేల చొప్పున ఆర్థిక బహుమతిని సర్పంచ్ బద్దిగంపూజితారెడ్డి అందించారు. పదవతరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.1500లు, రెండవబహుమతి రూ.1000, మూడవబహుమతి రూ.500లు అందించారు. అలాగే వేపలగుంటవెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కుమారుడు డా.వై.వి.అప్పారావు రూ.1,116, రూ.516 లు ఆర్థిక సాయం అందించారు. గంజిరామారావు,వెంకట్రావులు మొదటిబహుమతిగా రూ.1000, రెండవబహుమతిగా రూ.500లు బహుకరించి అభినందించారు. పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం వారు రూ.1,116, రెండవ బహుమతిగా రూ.520లు, మూడవ బహుమతిగా రూ.516లు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.కె.నాగేశ్వరరావు, పీటీఏ చైర్మన్ సీహెచ్‌నాగేశ్వరరావు, పూర్వవిద్యార్థుల సంఘం సమన్వయకర్త నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ బద్దిగంవెంకటరెడ్డి, రామిరెడ్డి, చింతపల్లిలక్ష్మయ్య, వీఆర్వో సంజీవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మాదల జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో పదవతరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 500కు పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ట్యాబ్‌తో పాటుగా నగదు బహుమతి, సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైద్యులు డా.జి.శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపసర్పంచ్ సైదా, పుల్లారెడ్డి , విద్యాకమిటీ చైర్మన్ సైదా, ఎంపీటీసీ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దమ్మాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులచే జాతీయ నాయకులు వేషధారణలు ఆకట్టుకున్నాయి. నార్నెపాడులోని జీఎమ్ఆర్ పబ్లిక్‌స్కూల్ లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జి.శివకుమార్‌రెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. అన్ని గ్రామ పంచాయతీల వద్ద స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి**

**ముప్పాళ్ళ:** విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుంటే అందమైన భవిష్యత్తు ఉంటుందని ముప్పాళ్ళ జిల్లా పరిషత్ పాఠశాల పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు, మాజీ జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. లింగారెడ్డి చెప్పారు. మండల కేంద్రమైన ముప్పాళ్ళ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదోతరగతిలో క్రమ శిక్షణతో కూడిన విద్య నభ్యసించిన విద్యార్థిని అభినందన కార్యక్రమం మంగళవారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యపై ఎంతో ఖర్చు చేస్తోందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. అవసరమైన దుస్తులు, పుస్తకాలు, తరగతి గదుల్లో ఫ్యానులు, సాంకేతికతతో కూడిన విద్యాబోధన చేపట్టిందన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందించే సదుపాయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో భాగంగా చంద్రయాన్-2 నిర్వహించిన వ్యాసరచన పోటీల్లోని విజేతలకు మొమెంటో, నగదు బహుమతి అందించారు. 2022-23 లో పదో తరగతిలో అత్యధిక మార్కులతో పాటుగా బెస్ట్ స్టూడెంట్ గా ఎంపికైన పి.రసూల్‌బికి రూ.10వేల నగదు ప్రోత్సాహకాన్ని మణికంఠ స్టూడియో నిర్వాహకులు కె.మల్లారెడ్డి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు లింగారెడ్డి చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్‌జెఎమ్‌రామలింగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.నాగేంద్రమ్మ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బి.శ్రీనివాసరావు, పీలా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంకొండలో...**

**బెల్లంకొండ:** స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకోవడం యువత కర్తవ్యంగా భావించాలని బెల్లంకొండ ఎంపీపీ చెన్నపురెడ్డి పద్మావెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం మండలలోని అన్ని గ్రామాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందంటే అందుకు ఎంతో మంది మహనీయులు దేశం కోసం వారి ప్రాణాలను అర్పించడం వల్లేనని ఆయన తెలిపారు. అనంతరం అధికారులు, మండల వైఎస్సార్ సీపీ నాయకులు అమర వీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో, పలు సచివాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. పలు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ గాదె వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఓర్సు సాంబశివరావు, చింతారెడ్డి సాయి రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు భద్రయ్య, మర్రి ప్రసాదరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాలలో.....**

అందరూ గాంధేయ మార్గాన్ని అనుసరించాలని ఆ విధంగా నడుచుకున్నప్పుడే మహనీయులకు మనమిచ్చే నిజమైన గౌరవ నివాళులని తహసీల్దార్ ఎస్.దుర్గేశ్వరరావు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కె.అమీర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నిర్మల, ఏఎస్సై బెనహర్, వివిధ గ్రామాల వీఆర్వోలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**నకరికల్లులో..**

**నకరికల్లు:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలు, పోలీస్ స్టేషన్, సచివాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.నగేష్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎ.బాలకృష్ణ, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ కె.దేవదాసు, హౌసింగ్ కార్యాలయంలో ఏఈ రాములునాయక్, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ఆయాపాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక ఎంపీపీ మెయిన్‌పాఠశాల విద్యార్థులు జాతీయనాయకుల వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేచారపు అనురాధ, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్ బీబాషా, జెడ్పీటిసి సభ్యుడు జూనెబోయిన హరీష్, ఏఎస్ఐలు, వెంకటేశ్వరావు, కోటేశ్వరరావు, ప్రసాద్, ఆర్ఐ యువరాజ్, ఈఓపీఆర్డీ గిరిధర్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

**ఆటో వర్కర్స్ యూనియన్ ర్యాలీ..**

స్థానిక ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారిపై జాతీయజెండాలు అలంకరించి ఆటోర్యాలీ నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు సోషల్‌మీడియా ఇన్‌చార్జి గోదా బాల, షేక్.మునాఫ్, మహ్మద్‌జానీ, శ్రీనివాసరావు, హనీఫ్, బొక్కా చిన్నశ్రీను, బాబు, శ్రీను, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ...**

స్థానిక చౌత్రాసెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాళంగి రామసుబ్బారావు, చందోలు ప్రకాశరావు, జూలకంటి సతీష్, కాకుమాను మాధవకుమార్, యేచూరి గణేష్. చిన్నిప్రసన్న, తిరువీధుల శ్రీనివాసరావు, మైలవరపు కాశీ, కిషోర్ పాల్గొన్నారు.

**ఇరుకుపాలెంలో....**

**ఇరుకుపాలెం(ముప్పాళ్ళ):** మండలంలోని ఇరుకుపాలెం సమీపంలోని మదర్‌థెరిస్సా దారుల్ ఉలూమ్ రషీదియాలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ముఫ్తీషేక్ అష్రఫ్ అహమ్మద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ నాయకులు డా.గజ్జలనాగ భూషణరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో డా.నూర్‌మొహిద్దీన్, షేక్‌అబ్దుల్ అజీమ్, షేక్‌జాని, షేక్‌బాజి, షేక్‌మాబు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగఫలం

**పెదకూరపాడు:** ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలు అర్పించి చేసిన త్యాగాల ఫలమే ఇప్పుడు మనం పిలుస్తున్న స్వేచ్ఛారాగమని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. పెదకూరపాడులోని మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, గుంటూరులోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుని వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదాసాంబిరెడ్డి, జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య మండల పార్టీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ షరీప్.ఎంపీటీసీ కంచర్ల నిర్మల,సుభాని, కో-ఆప్షన్ సభ్యులు రహ్మత్ భాష, కిషోర్‌రెడ్డి, సొసైటి అధ్యక్షుడు కల్లి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ క్షమారాణి, ఎంపీడీవో నరసింహరావు, ఎంఈఓ ఏకుల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

### త్యాగఫలంతోనే ....



**రాజుపాలెం:** ఎందరో మహను భావులు చేసిన త్యాగఫలంతోనే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని మండల పరిషత్ అధ్యక్షురాలు తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి అన్నారు మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ జెండా ఆవిష్కరించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు నళిని ,పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎమ్ నారాయణ, రాజుపాలెం జెడ్పీ పాఠశాలలో జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి జెండాను ఎగురవేసి ఆటలలోను, సాంస్కృతిక కార్యక్రమంలోను విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రాజుపాలెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ పులిబండ్ల అశోక్, గణపవరం, అనుపాలెం, పెదనెమలిపురి, గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు బొలమాల నాగమల్లేశ్వరరావు, సానికొమ్ము వెంకట సుబ్బమ్మ, కొర్రకూటి వెంకాయమ్మ, కోటనెమలిపురి, పెదనెమలిపురి జిల్లా పరిషత్ పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సునీతాశ్రీనివాసరెడ్డి జెండాను ఆవిష్కరించారు. రాజుపాలెం నవోదయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రత్తి రామారావు, రాజుపాలెం, ఆర్అండ్ఆర్ పాఠశాలలో సర్పంచ్ పులిబండ్ల అశోక్ జెండాలను ఎగురవేశారు.



క్రోసూరు మార్కెట్ యార్డులో జెండాకు వందన చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



అమరావతిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మేకల హనుమంతరావు



మల్లాది జెడ్పీ హైస్కూల్‌కు కంప్యూటర్ ప్రింటర్‌ను విరాళంగాడ అందజేస్తున్న దాతలు



ముప్పాళ్ళ మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ మారూరిపద్మ



జాతీయ జెండాకు గౌరవవందనం సమర్పిస్తున్న ఎస్ఐ బాలకృష్ణ, సిబ్బంది



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ ర్యాలీ



మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ



సబ్‌కోర్టులో జెండా వందనం చేస్తున్న న్యాయ మూర్తులు నాగవెంకటలక్ష్మీ, తౌషిద్ హుస్సేన్, జ్యోతి